ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 16.01.2025 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలో వ్యవసాయ రంగానికి మద్దతు ఇవ్వాలని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ భారత వ్యవసాయ పరిశోధనా మండలి ఐసిఏఆర్, వ్యవసాయ విశ్వ విద్యాలయాలకు విజ్ఞప్తి చేశారు.

2. భారత్ బ్రిటన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాల ఊపును కొనసాగించాల్సి ఉందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు బ్రిటన్ రక్షణ శాఖ మంత్రి జాన్ హేలీ తో జరిపిన టెలిఫోన్ సంభాషణలో పేర్కొన్నారు.

3. పరస్పర నైపుణ్యాలు, ప్రమాణాల గుర్తింపు వంటి చర్యల ద్వారా భౌగోళిక శ్రమ శక్తి కొరతను మన దేశం సమర్ధవంతంగా పరిష్కరించగలదని కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ చెప్పారు.

4. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పింఛన్ దారుల వేతనాల సవరణ కోసం 8వ వేతన సంఘం ఏర్పాటు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఈరోజు ప్రకటించింది.

## KARNATAKA – ICAR

దేశంలో వ్యవసాయ రంగానికి మద్దతు ఇవ్వాలని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ వ్యవసాయ పరిశోధనా మండలి ఐసిఏఆర్, వ్యవసాయ విశ్వ విద్యాలయాలకు విజ్ఞప్తి చేశారు.
కర్నాటకలోని ధార్వాడ్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన అమృత్ మహోత్సవ్‌లో ఆయన మాట్లాడుతూ... సాంకేతిక సహాయం , ఆర్థిక మద్దతు , విలువ

జోడింపు, సరసమైన ధరల మధ్య సమన్వయం బలోపేతం అయితే సాగు రంగంపై ఒత్తిడి తగ్గుంతుందని అంటూ

**సౌండ్ బైట్ ... జగదీప్ ధన్కడ్**

గోదాముల అభివృద్ధి, మార్కెటింగ్, విలువ జోడింపు , పాడిపరిశ్రమ నిర్వహణ ద్వారా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయవచ్చని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయాలు రైతులకు చేరువ కావాలని , కృషి విజ్ఞాన కేంద్రాలు నాడీ కేంద్రాలుగా ఉండాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ వ్యాపారం , ఎగుమతి నాలెడ్జ్ సెంటర్ల ద్వారా రైతుల పిల్లలు వ్యవసాయం వైపు ఆకర్షితులవ్వాలని ఆయన అన్నారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు రైతుల సంక్షేమం కోసం , వ్యవసాయ రంగంలో పరిశోధన కోసం కార్పోరేట్ సామాజిక బాధ్యత CSR నిధులు కేటాయించాలని ఉప రాష్ట్రపతి కోరారు.

NSD

## RAJNATH - UK SECRETARY

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు బ్రిటన్ రక్షణ శాఖ మంత్రి జాన్ హీలీ తో టెలిఫోన్ లో సంభాషించారు. ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న రక్షణ సహకార సమస్యలపై ఇ రువురు మంత్రులు చర్చించారు . ద్వైపాక్షిక సంబంధాలు ఊపు ను కొనసాగించాల్సి ఉందని పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ ప్రొపల్షన్ , జెట్ ఇంజన్లు వంటి రక్షణ సాంకేతిక రంగాలలో రెండు దేశాల మధ్య పురోగతిని కూడా వారు సమీక్షించారు. ఎలక్ట్రిక్ ప్రొపల్షన్‌పై ఇటీవల ఒక పత్రంపై సంతకం చేయడం పట్ల ఇద్దరు మంత్రులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఇండో-పసిఫిక్‌పై బ్రిటన్ దృష్టి పెరిగినందు వల్ల , 2025లో ఇరు దేశాలు ఉమ్మడి కృషి, మెరుగైన సముద్ర కార్యకలాపాలకు సంబంధించిన అవకాశాలను అన్వేషిస్తాయి.

NSD

## MANDAVIYA-CONFERENCE

పరస్పర నైపుణ్యాలు, ప్రమాణాల గుర్తింపు వంటి చర్యల ద్వారా భౌగోళిక శ్రామిక శక్తి కొరతలను మన దేశం సమర్థవంతంగా పరిష్కరించగలదని కార్మిక, ఉపాధి మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా స్పష్టం చేశారు. కొత్త ఢిల్లీలో ఈరోజు ఉద్యోగాల భవిష్యత్తు అనే అంశంపై జరిగిన స మావేశంలో ఆయన ప్రసంగిస్తూ ... నైపుణ్యాలు అనేవి ధృవపత్రాలకు పరిమితం కాకుండా అంతకుమించి సాధన పరమైన లైపుణ్య అనుభవం పెంచుకుని, పరిశ్రమలు, స్వయం ఉపాధి రంగాల కు సేవలందించాలని కోరారు. మన దేశ విశిష్ట అవసరాలకు తగ్గట్టుగా నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు పరిశ్రమ-విద్యా, శిక్షణ సంస్థల మధ్య అనుసంధానం భారతదేశ ఉండాలని కేంద్రమంత్రి సూచించారు.

NSD

## REPUBLIC DAY-CHIEF GUEST

ఈ సంవత్సరం కొత్త ఢిల్లీలో జరిగే 76వ గణతంత్ర దినోత్సవ కవాతుకు ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ముఖ్య అతిథిగా హాజరవుతారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆహ్వానం మేరకు, సుబియాంటో ఈనెల 25 నుంచి 26 వరకు మన దేశంలో అధికార పర్యటన జరుపుతారు. గత సంవత్సరం అక్టోబర్ లో అధికారం చేపట్టిన ప్రబోవో మొదటిసారి మన దేశ పర్యటనకు వస్తున్నారు. ఈ ఈ పర్యటన వల్ల ఇరువురు నేతలు ద్వైపాక్షిక సంబంధాలను సమగ్రంగా సమీక్షించడానికి ప్రాంతీయ, అంతర్జాతీయ సమస్యలపై చర్చించడానికి అవకాశం కలుగుతుంది. భారత్ - ఇండోనేషియా ల మధ్య స్నేహపూర్వక మైత్రి సంబంధాలున్నాయి.

NSD

## PM-BHARAT GLOBAL EXPO

రేపు న్యూఢిల్లీలో 2025 వాహనాల ప్రదర్శన భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్ పో ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించనున్నారు. ఆరు రోజుల పాటు జరిగే ఈ ఎక్స్ పో లో తొమ్మిది ఏకకాల ప్రదర్శనలు, 20 కంటే ఎక్కువ సమావేశాలు, పెవిలియన్‌లను నిర్వహిస్తారు. పరిశ్రమలు, ప్రాంతీయ స్థాయిల మధ్య సహకారాన్ని ప్రోత్సహించడానికి, మొబిలిటీ రంగంలో

విధానాలు, చర్యలను తెలియజేయడానికి రాష్ట్రాలకు చెందిన సెషన్‌లను కూడా ఈ ఎక్స్‌పో లో నిర్వహిస్తారు . ఈ సంవత్సరం ఎక్స్ పో లో ప్రపంచ వ్యాప్త ఎగ్జిబిటర్‌లు , సందర్శకులు పాల్గొనడంతో ఎక్స్‌పో ప్రపంచంలో ప్రాముఖ్యతను సంతరించుకుంది.

NSD

## FUR. REV. PAY COMMISSION

కేంద్ర ప్రభుత్వం 8వ వేతన సంఘాన్ని ఏర్పాటు కు ఆమోదం తెలిపింది . ఇందువల్ల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పింఛన్ దారులు లబ్ది పొందుతారు. ఈ మేరకు కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కొత్త ఢిల్లీలో ప్రకటించారు.

**సౌండ్ బైట్ అశ్విని వైష్ణవ్**

2026లో 7వ వేతన సంఘం కాలం ముగుస్తోందని, వేతనాల సరవణ కొరకు 8వ వేతన సవరణ సంఘం సిఫారసులు చేసేందుకు ఇప్పుడు తగినంత సమయం లభిస్తుందని అన్నా. త్వరలో కమిషన్ చైర్మన్ , ఇద్దరు సభ్యుల నియామకం జరుగుతుందని అశ్విని వైష్ణవ్ తెలిపారు.

NSD

## PREZ - NATIONAL SPORTS AWARD

రాష్ట్రపతి ద్రౌపది ముర్మ రేపు 2024 జాతీయ క్రీడా అవార్డుల ను ప్రదానం చేయనున్నారు. ప్రపంచ చెస్ ఛాంపియన్ డి గుకేశ్ , పారిస్ ఒలింపిక్స్ లో ద్వంద పతక విజేత మను భాకర్, భారత హాకీ టీమ్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ , పారిస్ పారాలింపిక్స్ లో బంగారు పతక విజేత ప్రవీణ్ కుమార్‌లకు రాష్ట్రపతి భవన్ లో జరిగే కార్యక్రమంలో మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డును అందజేయనున్నారు. గత నాలుగు సంవత్సరాల కాలంలో క్రీడా రంగంలో అద్భుతమైన, అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినందుకు ఈ అవార్డు లను అందజేస్తారు. 32 మంది క్రీడాకారులకు అర్జున అవార్డు అందనుండగా, వారిలో అథ్లెట్లు జ్యోతి యర్రాజి , అన్నూ రాణి, బాక్సర్లు నీతూ, సావీటీ, చెస్ క్రీడాకారిణి వంటికా అగర్వాల్, హాకీ క్రీడాకారిణులు సలీమా

టెటే, అభిషేక్, సంజయ్, జర్మన్‌ప్రీత్ సింగ్, సుఖజీత్ సింగ్ లు ఉన్నారు.

NSD

**MAHAKUMBH - FOREIGN DELEGATION**

మహాకుంభ మేళాలో భాగంగా 10 దేశాలకు చెందిన 21 మంది సభ్యుల ప్రతినిధి బృందం ఈరోజు త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం చేసింది. హెలికాప్టర్ ద్వారా మహాకుంభ్ ప్రాంతాన్ని వీక్షించారు. విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ ఆహ్వానం మేరకు ఈ ప్రతినిధి బృందం నిన్న మహాకుంభ మేళా చేరుకుంది . ఆరైల్‌లోని టెంట్ సిటీలో వీరికి బసకు ఏర్పాట్లు చేశారు. ప్రయాగ్‌రాజ్ సాంస్కృతిక , చారిత్రక వారసత్వాన్ని తెలుసుకునేందుకు ఈ బృందం ఆయా ప్రాంతాలను సందర్శించింది. ఫిజి, ఫిన్లాండ్, గయానా, మలేషియా, మారిషస్, సింగపూర్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, ట్రినిడాడ్, టొబాగో, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రతినిధులు ఈ అంతర్జాతీయ బృందంలో ఉన్నారు.

NSD

**GAZA CEASEFIRE**

ఇజ్రాయెల్, గాజా ల మధ్య కాల్పుల విరమణ , బందీల విడుదల ఒప్పందంపై ఇజ్రాయెల్ క్యాబినెట్ ఓటింగ్ ను ఆలస్యం చేస్తోంది. ఇందుకు సంబంధించిన ఒప్పందంలో కొన్ని అంశాల పట్ల అజ్రాయెల్ అభ్యంతరం తెలిపి హమాస్‌ను తప్పుపట్ట డం ఇందుకు కారణం. అయితే, ఈ ఆరోపణలను హమాస్ ఖండించింది . సంధికి కట్టుబడి ఉన్నట్లు తెలిపింది. ఈ ఒప్పందం , ఆదివారం నుండి అమలు లోకి రావలి ఉంది. గాజా స్ట్రిప్ నుండి ఇజ్రాయెల్ దళాలను క్రమంగా ఉపసంహరించడం ద్వారా తొలుత ఆరు వారాల పాటు కాల్పుల విరమణ అమలవుతుంది. ఇజ్రాయెల్ నిర్బంధించిన పాలస్తీనా ఖైదీలకు గాను హమాస్ చేతి లో ఉన్న ఇజ్రాయెల్ బందీలను విడుదల చేస్తారు.

NSD

**EVE. DELHI-NOMINATIONS**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల లో నామినేషన్ల దాఖలుకు ఈరోజు చివరి కాగా ఆమ్ ఆద్మీ, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు ప్రముఖ అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేతలు మనీష్ సిసోడియా , సౌరభ్ భరద్వాజ్, గోపాల్ రాయ్‌తో పాటు బీజేపీ నేతలు హరీష్ ఖురానా , మంజీందర్ సింగ్ సిర్సా, ఆశిష్ సూద్, కపిల్ మిశ్రాలు నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ నుంచి నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులలో సందీప్ దీక్షిత్, అరీబా ఖాన్ కూడా ఉన్నారు.

NSD

**GAURAV :: KAVITA EP-I 16.01.2025**

**KARNATAKA - ICAR**

Vice President Jagdeep Dhankhar has urged the active participation of ICAR and Agricultural Universities across the country to support the farming sector. Speaking at the Amrit Mahotsav of the University of Agricultural Sciences in Dharwad today in Karnataka, the Vice President said there is a need to strengthen collaboration for technical assistance, economic support, value addition, and fair pricing to de-stress the farm sector. He noted that the farm sector can be empowered by the development of warehousing, marketing, value addition, and dairy management. He called upon Agri universities to reach out to farmers, with Krishi Vigyan Kendras being the nerve centres. The children of farmers, he added, must be attracted to agriculture through agribusiness and export knowledge centres. He called upon the agro-based industry and agriculture-based industry to provide CSR funds for the welfare of farmers and for research in the farm sector.

**<>SUDHINDRA/ BENGALURU /MAIL/1620 HRS**

**GAURAV EP-I 16.01.2025**

**PREZ - NATIONAL SPORTS AWARD**

President Droupadi Murmu will confer National Sports Awards 2024 at Rashtrapati Bhavan tomorrow. World Chess Champion D Gukesh, Double Medalist in Paris Olympics Manu Bhaker, Indian Hockey Team Captain Harmanpreet Singh and Gold Medalist in Paris Paralympics Praveen Kumar will be presented Major Dhyan Chand Khel Ratna Award. The award is given for the spectacular and most outstanding performance in the field of

sports by a sportsperson over the period of the previous four years.

32 Sportspersons will be given Arjuna Award. They include Athletes Jyothi Yarraji and Annu Rani, Boxers Nitu and Saweety, Chess player Vantika Agrawal, Hockey players Salima Tete, Abhishek, Sanjay, Jarmanpreet Singh and Sukhjeet Singh. Para-Archer Rakesh Kumar, Para Athletes Preeti Pal, Jeevanji Deepthi, Ajeet Singh and Sachin Khilari will also get Arjun Award. Veteran Athlete Sucha Singh and veteran para swimmer Murlikant Petkar will be honoured with Arjuna Awards (Lifetime).

Para-Shooting coach Subhash Rana, Shooting coach Deepali Deshpande, Hockey coach Sandeep Sangwan, Badminton coach S Muralidharan and Football coach Armando Agnelo Colaco will be presented Dronacharya Award.

**<><>DIPENDRA/1735 HRS**

**GAURAV EP-I 16.01.2025**

**RAJNATH - UK SECRETARY**

Defence Minister Rajnath Singh today held a telephonic conversation with the UK Secretary of State for Defence, John Healey. The two ministers discussed the ongoing defence cooperation issues and emphasised the need to maintain the momentum in bilateral relations. They also reviewed the progress made between the two countries in niche defence technology areas such as Electric Propulsion and jet engines. The two ministers expressed satisfaction over the recent signing of the Statement of Intent on Electric Propulsion. With the increased focus of the UK on the Indo-Pacific, both sides will explore the possibilities of joint work and enhanced maritime engagements in 2025.

**<><>DIPENDRA/1724 JRS**

**GAURAV EP-I 16.01.2025**

**PM-BHARAT GLOBAL EXPO**

Prime Minister Narendra Modi will inaugurate the Bharat Mobility Global Expo 2025 in New Delhi tomorrow. The six-day expo will host over nine concurrent shows, more than 20 conferences and pavilions. Along with that the Expo will also feature states sessions to showcase policies and initiatives in the mobility sector to enable the collaboration between industry and regional levels. This year’s expo will have a special emphasis on the global significance with participation from across the globe as exhibitors and visitors.

<><><>SUMIT/1817 HRS

**GAURAV :: KAVITA EP-I 16.01.2025**

**MAHAKUMBH - FOREIGN DELEGATION**

A 21-member delegation from 10 countries today took a holy dip at the Triveni Sangam. They also enjoyed an aerial view of the Mahakumbh area via helicopter. The delegation, invited by the Ministry of External Affairs, arrived yesterday. Arrangements for the delegation’s stay were made at the Tent City in Arail. The delegation also toured the Mahakumbh Mela area. A heritage walk allowed the members to explore the cultural and historical heritage of Prayagraj. The international delegation includes representatives from Fiji, Finland, Guyana, Malaysia, Mauritius, Singapore, South Africa, Sri Lanka, Trinidad and Tobago, and the United Arab Emirates.

**<>ANUPAM/ANAND/PRAYAGRAJ /MAIL/1553 HRS**

**GAURAV EP-I 16.01.2025**

**FUR. REV. PAY COMMISSION**

Government today announced the setting up of the 8th Pay Commission for the Central government employees and pensioners. An announcement in this regard was made by Union Information and Broadcasting Minister Ashwini Vaishnaw in New Delhi. The Minister said that the term of 7th Pay Commission is going to end in 2026 and the setting up of 8th Pay Commission now will give enough time to receive recommendations of the Pay Panel. He said, the appointment of Chairman and two members of the Commission will be made soon.

**BYTE- Ashwini Vaishnaw**
**(https://x.com/airnewsalerts/status/1879829958706745635)**

**<><><><>DIPENDRA/PHONE/DIWAKER/1545 HRS**

**REPUBLIC DAY-CHIEF GUEST**

President of Indonesia, Prabowo Subianto, will be the Chief Guest at the

76th Republic Day celebrations this year. At the invitation of Prime Minister Narendra Modi, President Subianto will pay a state visit to India on the 25th and 26th of January. According to the Ministry of External Affairs, this will be President Prabowo's first visit to India after assuming office in October 2024. This visit will provide an opportunity for the leaders to undertake a comprehensive review of bilateral ties as well as to discuss regional and global issues of mutual interest. India and Indonesia share warm and friendly ties. As a Comprehensive Strategic Partner, Indonesia is an important pillar in India's Act East Policy and the Indo-Pacific region.

**<><><> Bhupendra/1550 HRS**

**GAURAV EP-I 16.01.2025**

**MANDAVIYA-CONFERENCE**

Labour and Employment Minister Dr. Mansukh Mandaviya highlighted India's potential to address global workforce shortages through initiatives like the Mutual Recognition of Skills and Standards. Addressing a conference on the Future of Jobs in New Delhi today, Mr. Mandaviya emphasized that skilling should go beyond certificates and focus on equipping individuals with practical expertise to meet the dynamic demands of the industry and self-employment sectors. He added that a strong industry-academia linkage can create a skilling model tailored to India's unique needs.

**<><><>SUMIT/1556 HRS**

**GAURAV EP-I 16.01.2025**

**EVE. DELHI-NOMINATIONS**

Several prominent candidates of Aam Aadmi Party, BJP and Congress today filed their nominations on the second last day of nominations for the Delhi Assembly Polls. Senior Aam Aadmi Party leaders, Manish Sisodia, Saurabh Bhardwaj, and Gopal Rai along with BJP leaders Harish Khurana, Manjinder Singh Sirsa, Ashish Sood, and Kapil Mishra have filed their nomination from different assembly constituency in the national capital. Sandeep Dikshit, and Areeba Khan among some other Congress candidates have also submitted their nominations today. Many candidates today held road shows and some of them visited religious places to seek blessings before filing their nominations. All three prominent parties have started roping in their star campaigners in the city to campaign in favour of their candidates. Senior AAP leader and Punjab Chief Minister Bhagwant Mann

today held two road shows in Seelampur and Ghonda area. While, Senior BJP leaders including Arjun Ram Meghwal, Bhagirath Chaudhary, Anurag Singh Thakur, Sanjeev Balyan, Manoj Tiwari, Ravi Kishan and Anil Baluni, among others accompained BJP candidates from various constituencies to file their nominations. From Congress's side, Senior Party leader and Telangana Chief Minister Revanth Reddy also held Press conference in New Delhi and promised that congress will provide LPG cylinders at five hundred rupees if comes to power.

**SAKLEN/1649 HRS**

**GAURAV EP-II 16.01.2025**

**GAZA CEASEFIRE**

Israel has delayed a cabinet vote on the Gaza ceasefire and hostage deal, blaming Hamas for reneging on parts of the agreement. However, Hamas has denied the accusation and said it is committed to the truce. The deal, scheduled to be implemented from Sunday, outlines a six-week initial ceasefire with the gradual withdrawal of Israeli forces from the Gaza Strip. Hostages taken by Hamas would be freed in exchange for Palestinian prisoners detained by Israel. Meanwhile, Gaza's civil defense agency has said at least 70 people have been killed in Israeli strikes since a ceasefire deal was announced.

**MANISH DEEP/NET/1726 HRS**